


**అమెరికాలో రోడ్డు ప్రమాదం**

గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 252 మంగళవారం 30 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**రెండు ఏసీ బోగీలు అగ్నికి ఆహుతి**

**మంటల్లో చిక్కుకుని ఒకరు మృతి**



యలమంచిలి**డిసెంబర్: 29:**
టాటానగర్ నుంచి ఎర్నాకుళం వెళ్తున్న ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలులో అనకాపల్లి జిల్లా యలమంచిలి రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున మంటలు వ్యాపించి రెండు ఏసీ బోగీలు అగ్నికి ఆహుతయ్యాయి. బయటకు రాలేక ఒకరు మృతి చెందారు.సౌత్ సెంట్రల్ డిఆర్ఎం మోహిత్ సోనాకియా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మిగతా 2లో...

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

## హాజరైన సీఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్

**కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు -కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు**

**కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు -అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు**



హైదరాబాద్,**డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మిగతా 2లో...

**ఉన్నావ్ లైంగికదాడి కేసులో**


# సెంగార్‌కు షాక్

**హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీం స్టే**

**'ప్రజా సేవకుడు' అనే పదానికి హైకోర్టు ఇచ్చిన వివరణ తప్పు**

**హర్షం వ్యక్తం చేసిన బాధితురాలు**

**న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందంటూ వెల్లడి**



న్యూఢిల్లీ **డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**
ఉన్నావ్ లైంగికదాడి కేసులో బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీర్ సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన బెయిల్‌పై సుప్రీంకోర్టు స్టే విధించింది. 2017లో ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో ఓ యువతిని ఉద్యోగం ఇస్తానని ఇంటికి పిలిచి నాటి బీజేపీ ఎమ్మెల్యే కుల్దీర్ సింగ్ సెంగార్ లైంగికదాడికి పాల్పడిన ఘటనపై ఆయనకు న్యాయస్థానం జీవిత ఖైదీ శిక్షను విధించిన విషయం విదితమే. అయితే ఆయనకు విధించిన జీవిత ఖైదును రద్దు చేస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై విమర్శలు వెల్లువెత్తాయి. అటు బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. మరోవైపు ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఇద్దరు న్యాయవాదులు అంజలే పటేల్, పూజా శిల్పకర్, సీబీఐ వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి.
సోమవారం ఈ పిటిషన్లను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జెకె.మహేశ్వరి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది మిగతా 2లో...

**బంగ్లాదేశ్ చొరబాటుదారులు**

## దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం



**అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా**

**బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం**

**అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ**

భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. మిగతా 2లో...

## 'పాత బాస్' కోసమే రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టును నిలిపివేశారు

**కేసీఆర్‌కు పేరు వస్తుందన్న భయంతో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపణ**

**ఆర్థిక ప్రయోజనాల కోసమే జీహెచ్ఎంసీ విభజనకు కుట్ర అంటూ ఫైర్**

**ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ కావడం లేదని సీఎం చెప్పగలరా అని ప్రశ్న**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై సర్పంచ్ ఎన్నికలే ప్రజా తీర్పు అని ఉద్ఘాటన**

హైదరాబాద్,**డడిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 'పాత బాస్', ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును ప్రసన్నం చేసుకునేందుకే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మాజీ సీఎం కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే భయంతో పాటు, చంద్రబాబుకు ఆగ్రహం కలుగుతుందనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి పనులను ముందుకు సాగనీయడం లేదని ఆయన విమర్శించారు. సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, .మిగతా 2లో...




# జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

## కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు

- **రాష్ట్రంలోని 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య**
- **మదనపల్లె కొత్త జిల్లాలో రాయచోటి విలీనం**
- **రాయచోటి మార్పుపై కన్నీరు పెట్టుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

అమరావతి,**డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** జిల్లాల ఏర్పాటు, పునర్విభజనలపై ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని మదనపల్లె కొత్త జిల్లాకు,మిగతా 2లో...



## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

**ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్,**డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్. మిగతా 2లో...




## తిరుమల చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి...

**స్వాగతం పలికిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

**కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్న రేవంత్ రెడ్డి**



తిరుమల,**డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం తిరుమల క్షేత్రానికి చేరుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను చైర్మన్ శాలువాతో సత్కరించి,మిగతా 2లో...



## తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు**

**క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు -టోకెన్లు ఉన్నవారికే దర్శన భాగ్యం**

# జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

రాజంపేటను కడప జిల్లాకు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు, గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి (ఖీజీపూసజీబజీట ఖీ।టటా) కన్నీటి పర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి మార్పుపై ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చుకుంటే తలెత్తే సాంకేతికపరమైన ఇబ్బందులను మంత్రికి ఆయన వివరించారు. రాయచోటి అభివృద్ధి విషయాన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు ఇచ్చారు. రాంప్రసాద్‌రెడ్డి ప్రస్తుతం రాయచోటి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో సాంకేతిక అంశాలను పక్కన పెట్టి జిల్లాల పునర్విభజనను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలంటూ ఆందోళనలు, నిరసనలకు దిగారు. ముఖ్యంగా ఈ అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దాంతో ఈ సమావేశంలో కొద్ది సేపు నిశబ్దం ఆవరించింది. జిల్లా కేంద్రం మార్చుకుంటే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మంత్రి రాం ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాయచోటి అభివృద్ధిని తాను చూసుకుంటానంటూ మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి సీఎ చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోపాటు రాం ప్రసాద్ రెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చారు. కానీ మీడియా ప్రతినిధులతో మాట్లాడకుండానే రాం ప్రసాద్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు.

# ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

(మొదటి పేజి తరువాయి)

టాటానగర్ నుంచి ఎర్నాకుళం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు (18189)లో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు ఒంటిగంట సమయంలో యల మంచిలి రైల్వే స్టేషన్‌కు సమీపంలోకి వచ్చేసరికి బీ1, ఎం2 బోగీల్లో మంటలు వ్యాపించాయి. దీంతో, అప్రమత్తమైన ప్రయాణికులు చైన్ లాగారు. అదే సమయంలో పొగలు రావడం గమనించిన లోకో పైలెట్, గార్డ్ యలమంచిలి రైల్వే స్టేషన్లో రైలును నిలిపివేశారు. మంటలు వ్యాపించిన రైలు బోగీలను లోకో పైలెట్లు రైలు నుంచి విడదీసి రైలును దూరం చేశారు. రైలులోని బి1 బోగీలో 76 మంది, ఎం2 బోగీలో 82 మంది ప్రయాణికులు ఉన్నారు. అందరు క్షేమంగా దిగిపోగా, బి1లో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన సుందర్ చంద్రశేఖర్ (70) రైలు దిగలేక బోగీలో ఉండిపోయి మంటల్లో కాలిపోయి మృతి చెందారు.

రైలు బోగీలకు వ్యాపించిన మంటలను యలమంచిలి, నక్కపల్లి, అనకాపల్లి నుంచి నాలుగు అగ్నిమాపక వాహనాలు సుమారు నాలుగు గంటల పాటు కష్టపడి అదుపులోకి తీసుకొచ్చాయి. అనంతరం సుమారు తెల్లవారుజామున 5.30 గంటలు సమయంలో బి1, ఎం2 బోగీలను, వాటిలో ప్రయాణికులను అక్కడే వదిలేసి రైలు బయలుదేరి వెళ్లింది. ఆ కాలిన బోగీలను యలమంచిలి రైల్వే యార్డ్‌కు తరలించారు. ఈ రెండు బోగీల్లోని ప్రయాణికులను బస్సుల్లో సామర్లకోట వరకు తరలించి, అక్కడ ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌కు రెండు అదనపు బోగీలను అమర్చి ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చే ఏర్పాట్లు చేసినట్లు డిఆర్ఎం తెలిపారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని యలమంచిలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం అందిస్తామని డిఆర్ఎం తెలిపారు. రైల్వే క్లూస్ టీం, ఫోరెన్సిక్ టీం వారు రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. దర్యాప్తు అనంతరం ప్రమాదానికి కారణాలను వెల్లడిస్తామని డిఆర్ఎం తెలిపారు.

**కదిలిన అనకాపల్లి జిల్లా యంత్రాంగం**

రైలు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్‌పి తుహిన్ సిన్హా తమ పరివారంతో అక్కడకు వచ్చి పరిశీలించారు. స్థానిక రెవెన్యూ అధికారులు ప్రయాణికులకు అల్పాహారం అందించి, వారిని బస్సుల్లో పంపించే ఏర్పాట్లు చేశారు. రైల్వే డీఐజీ బి.సత్య ఏసుబాబు, అనకాపల్లి ఆర్‌డిఓ షేక్ అయేషా, యలమంచిలి తహశీల్దార్ వరహాలరావు యలమంచిలి సీఐ ధనుజయరావు, ఎస్ఐ సావిత్రి, రైల్వే అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

## ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు

### క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు

### -టోకెన్లు ఉన్నవారికే దర్శన భాగ్యం

**తిరుమల,,డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**

శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు.

ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులతో అన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుండి ఐటీ నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల సెంటర్ లో ప్రదర్శించాలని చెప్పారు. భవిష్యత్తులో తిరుమలకు వచ్చే భక్తుల కోసం సమస్య రహిత వ్యవస్థను నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి. హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని చాలా వరకు

ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. చలికాలం కావడంతో క్యూలైన్లలోని అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు చల్లబడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మూడు మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తుల కోసం టీటీడీ అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించు కునేందుకు వివిధ భాషల్లో సూచిక బోర్డులను కూడా క్యూలైన్లలో మరియు ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ టీటీడీ క్యూలైన్లలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలను పురస్కరించుకుని విచ్చేసే భక్తుల రద్దీ దృష్ట్యా డిసెంబర్ 28 నుండి జనవరి 7వ తేది వరకు తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ లో భక్తులకు ఇచ్చే ఎూఆ టోకెన్ల జారీని రద్దు చేయడం జరిగింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించవలసిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది. తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు. తొలి మూడు రోజులు అనగా, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 01వ తేదీల్లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం.

టోకెన్ పొందిన భక్తులు తమకు కేటాయించిన తేదీలలో నిర్దేశిరచిన సమయానికి మాత్రమే తిరుమలలోని దర్శన ప్రవేశ మార్గాలకు చేరుకోవాల్సి ఉంటుంది. వైకుంఠ ఏకాదశి నుంచి పదిరోజుల పాటు తిరుమలలో భక్తులకు ఏ ఇబ్బందులూ రాకుండా పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు తితిదే అదనపు ఈఓ వెంకయ్య చౌదరి వెల్లడించారు. తొలిరోజు ప్రొటోకాల్ దర్శనాలు ముగిసిన వెంటనే స్లాటెడ్ సర్వదర్శనం మొదలవుతుంది. సోమవారం అర్ధరాత్రి తర్వాత 1:30 నుంచి మంగళవారం రాత్రి 11:45 గంటల మధ్య.. 20 గంటల పాటు సామాన్యులకే అవకాశం కల్పిస్తాం. సుమారు 70వేల మందికి దర్శనం చేయించాలన్నది లక్ష్యం. ఏ రోజు టోకెన్ పొందితే, అదేరోజు దర్శనం చేయించేలా గంటలవారీగా లెక్కలు కట్టి అమలుచేస్తాం. ఇందుకోసం ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వినియోగించనున్నాం. భక్తులు టోకెన్‌పై నిర్దేశిరచిన సమయానికి, సూచించిన ప్రదేశానికి రావాలి. వేచి ఉండే భక్తులకు పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం తదితర 16 రకాల ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నాం. మొదటి మూడు రోజులు 24 గంటలూ అన్నప్రసాదాలు, వేడి పానీయాలు కాఫీ, టీ, బాదం పాలు, చిన్నపిల్లలకు పాలు సిద్ధంగా ఉంటాయి. నిత్యం 4.30 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుతున్నాం. లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించేందుకు డిజిటల్ పేమెంట్ కియోస్క్‌లు ఏర్పాటుచేశాం. నగదురహితంగా స్లిప్పులు పొంది నేరుగా లడ్డూలు తీసుకోవచ్చు. పూర్తిగా ఆటోమేటెడ్ సిస్టమ్‌లో గదులు కేటాయిస్తున్నాం. కొత్తగా అందుబాటులోకి వచ్చిన వెంకటాద్రి నిలయం (పీఏసీ-5)లో అద్భుత వసతులున్నాయి. భక్తులు గదుల కోసం వేచిచూడకుండా, ఇక్కడ స్నానాదులు ముగించుకుని తమ స్లాట్ ప్రకారం దర్శనానికి వెళ్తే మంచిదని సూచించారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)

మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు. జీహెచ్ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు. దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు.

# తిరుమల చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి...

(మొదటి పేజి తరువాయి)

శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు.

రేపు (మంగళవారం) ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శ్రీవారిని దర్శించుకోనున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్నారని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

కాగా, సీఎం రేవంత్ రెడ్డి రేపు సాయంత్రం హైదరాబాద్ తిరిగి వస్తారు. ఎల్లుండి నుంచి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారు.

# యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

(మొదటి పేజి తరువాయి)

కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి ఛైర్మన్ సీహెచ్.ప్రియాంక,దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉన్నావ్ లైంగికదాడి కేసులో సెంగార్‌కు షాక్

(మొదటి పేజి తరువాయి)

బాధితురాలి భద్రతకు సంబంధించిన అంశాలతో సీబీఐ ప్రస్తావించిన అంశాలను ధర్మాసనం పరిశీలించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను నిలిపివేయడంతో పాటు నిందితుడు కుల్దీప్ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌ను ఆదేశించింది. అలాగే డిసెంబర్ 23న ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీర్ సింగ్ సెంగార్‌ను జైలు నుంచి విడుదల చేయొద్దని సూచించింది. సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వాలని కోరారు.

సెంగార్ తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ దవే, ఎన్. హరిహరన్ వాదనలు వినిపిస్తూ సీబీఐ పిటిషన్‌ను వ్యతిరేకించారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సెక్షన్ 5 కింద 'ప్రజా సేవకుడు (పబ్లిక్ సర్వెంట్)' అనే పదానికి హైకోర్టు ఇచ్చిన వివరణ తప్పుగా ఉందని, చివరికి చట్టాన్ని రూపొందించే వారిని మినహాయింపునకు దారి తీస్తుందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. "చట్టపరమైన సమస్యను పరిగణనలోకి తీసుకోవాలి. ఈ ఉత్తర్వును జారీ చేసిన హైకోర్టు న్యాయమూర్తులు అత్యుత్తమ న్యాయమూర్తులు. కానీ మనమందరం తప్పులు చేసే అవకాశం ఉంది. దయచేసి పోక్సో కింద "పబ్లిక్ సర్వెంట్" అనే దానికి ఈ నిర్వచనాన్ని చూడండి. చట్టం ప్రకారం ఒక కానిస్టేబుల్ ప్రభుత్వ సేవకుడిగా ఉంటాడని, కానీ శాసనసభ సభ్యుడు మినహాయించబడతారని మేము ఆందోళన చెందుతున్నాం" అని అత్యున్నత ధర్మాసనం పేర్కొంది.

**న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది : బాధితురాలు**

ఉన్నావ్ లైంగికదాడి కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం పట్ల బాధితురాలు సంతృప్తి వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. "ఈ నిర్ణయంతో నేను చాలా సంతోషంగా ఉన్నాను. సుప్రీంకోర్టు నుంచి నాకు న్యాయం లభించింది. నేను మొదటి నుంచీ న్యాయం కోసం నా గొంతును వినిపిస్తున్నా. నేను ఏ కోర్టుపైనా ఆరోపణలు చేయను. నాకు అన్ని కోర్టులపై నమ్మకం ఉంది. కానీ సుప్రీంకోర్టు నాకు న్యాయం చేసింది. అలానే కొనసాగుతుంది" అని బాధితురాలు అన్నారు.

# బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

(మొదటి పేజి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు.

ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు.

బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

# 'పాత బాస్' కోసమే రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టును నిలిపివేశారు

(మొదటి పేజి తరువాయి)

పాలమూరు ప్రాజెక్టుకు కేవలం 45 టీఎంసీల కేటాయింపులను అంగీకరించడం రాష్ట్రానికి నష్టదాయకమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు అంగీకరించిందని, దాని ఆధారంగానే బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కోరిందని గుర్తుచేశారు. కేసీఆర్ చిత్తశుద్ధి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిందని, దానిపై ఎన్ని విచారణలు జరిపినా రాజకీయంగా తమకు నష్టం లేదని, నీళ్లు ఇచ్చిందెవరో ప్రజలకు తెలుసని అన్నారు.

ఆర్థిక ప్రయోజనాల కోసమే, మర్చంట్ బ్యాంకర్లు, బ్రోకర్ల సలహాతో జీహెచ్ఎంసీని మూడు భాగాలుగా విభజించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని, అసెంబ్లీలో చర్చిస్తామని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై స్పందిస్తూ, నిఘా వ్యవస్థలు నెహ్రూ కాలం నుంచి ఉన్నాయని, ప్రస్తుతం ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ కావడం లేదని సీఎం కచ్చితంగా చెప్పగలరా అని ప్రశ్నించారు.

సిట్‌లు, విచారణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ పాలనపై ప్రజా తీర్పు అని, రెండేళ్లలోనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆయన వ్యాఖ్యానించారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలి

**రాయపర్తి/డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాతోత్ హమ్యా నాయక్ అన్నారు.సోమవారం మండలంలోని మహబూబ్ నగర్ అద్యక్షుడు పెండ్లి మొగిలి,బంధన్ పల్లి అద్యక్షుడు బాసాటి కిషన్,కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల పైన ప్రజల నుండి విశేషా



స్పందన లభిస్తుందని అందుకు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ప్రత్యక్ష సాక్షాలుగా నిలిచాయని అన్నారు,సర్పంచ్ ఎన్నికలపై ఎర్రబెల్లి దయాకర్ రావు,బీఆర్ఎస్ సోషల్ మీడియా బూటకపు ప్రచారాలు మానుకోవాలని,పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో నిలిచిందన్న విషయాన్ని మర్చిపోద్దని హెచ్చరించారు.రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు సమయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మాజి టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,ఆకుల సురేందర్ రావు, భూక్య సమ్మయ్య, నంగునూరి అశోక్, కుందూరు రత్నాకర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మచ్చ నిలయ,ఎండి నయీమ్, ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లకావత్ భాస్కర్, పెండ్లి మహేందర్ రెడ్డి, చెన్నబోయిన రవి, దేదావత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి విశేషా స్పందన





**రాయపర్తి/డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గారె సహేంద్రబిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారే సహేంద్ర భిక్షపతి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రత్యేక ఎజెండా అని అన్నారు.గ్రామ ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను తీసుకొని వాటిని పరశీలించి వాటిని అతి త్వరలో పరిష్కరిస్తామని ఇంకా ఎలాంటి సమస్యలున్నా పాలకవర్గం ద్రుష్టి కి తీసుకురావాలని పై అధికారులతో మాట్లాడి త్వరగా సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్,ఉప సర్పంచ్ మచ్చ రమేష్,వార్డు సభ్యులు గారే కల్యాణి విష్ణు, కారోబార్ మల్లయ్య, తదితరులు పాలుగోన్నారు

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో మెడికల్ దందా పై
# లోకాయుక్త విచారణకు ఆదేశం

### సామాజిక కార్యకర్త సైదులు ఫిర్యాదుతో వెలుగులోకి

### జనవరి 2 న హాజరుకావాలని నోటీసు

**ఖమ్మం/ డిసెంబర్ 29(జర్నలిస్టు వార్త):**



FORM NO.VI
{ See Rule 5 (3) }
PROCEEDINGS OF THE LOKAYUKTA OF TELANGANA
#5-9-49,BASHEERBAGH, HYDERABAD-500 063.

To
Sri Allutla Saidulu,
S/o. Ramulu,
Chennaram Village,
Nelakondapalli Mandal,
Khammam District - 507 160,
Mobile No. 98484 67542.

Sir/Madam

Ref :- Complaint No: 1164/2025/B1

* * *

1. Your complaint dated 18.11.2025 against the Commissioner registered as Complaint No. 1164/2025/B1 stands posted to 02.01.2026 at 11.00 AM. for preliminary verification by the Hon'ble Lokayukta/Upa Lokayukta.
2. You are hereby informed that you may appear in person at the time mentioned above with if you wish to be heard at the time of such preliminary verification.
3. You may take the assistance of a legal practitioner to present your case .
4. If you fail to appear as aforesaid either in person or through a legal practitioner, the matter will be decided in your absence.

REGISTRAR

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల్లో నడుస్తున్న అక్రమ మెడికల్ దందాను అరికట్టాలని కోరుతూ కోరుతూ నేలకొండపల్లి మండలానికి చెందిన సామాజిక కార్యకర్త ఎల్లుట్ల సైదులు లోకాయుక్త కి ఇటీవల చేసిన ఫిర్యాదు పై అధికారులు విచారణకు ఆదేశించారు.మెడికల్ మాఫియా సిండికేట్ గా మారి అనేక ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహించడంతో పాటుగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుబంధంగా రక్త,వైద్య పరీక్షల ల్యాబ్,స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి అమాయక ప్రజల నుండి పెద్ద ఎత్తున డబ్బులు లాగుతున్నారని ఆరోపించారు.కనీసం ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ కూడా లేదని,ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఎలా బయటికి వెళ్లాలో కూడా తెలియని గందరగోళ పరిస్థితి రోగుల్లో నెలకొందని తెలిపారు.ఈ విషయం పై ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకి,జిల్లా కలెక్టర్ కి 2024 ఆగస్టు ఐదో తేదీన చేసిన ఫిర్యాదు.అదే విధంగా జిల్లా వైద్య విదాన పరిషత్ డైరెక్టర్,కమీషనర్ కి 2024 ఆగష్టు,ఎనిమిదిన రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదుల పై నిజ నిర్ధారణ కమిటీని నియమించి,తక్షణమే ప్రత్యేక విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ ఆస్పత్రులను సీజ్ చేసి,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.దీంతో స్పందించిన లోకాయుక్త జనవరి 2,2026 న ప్రత్యక్షంగా విచారణకు హాజరుకావాలని నోటీసు ద్వారా విచారణకు ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి/డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని పెరికేడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల మల్లయ్య సతీమణి నిమ్మల ఐలమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ




**రాయపర్తి/డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జగన్నాథపల్లి గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు బద్దం రంగారెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించగా సోమవారం ఆయన దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి పాల్గొని చిత్ర పటానికి నివాళు లు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య,నంగు నూరి అశోక్,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి,కుందూరు రత్నాకర్ రెడ్డి,పాల్వంచ కోటేశ్వర్, కుందూరు విక్రమ్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి,గుగులోత్ యాకుబ్, లకావత్ భాస్కర్,కంధికట్ల యాకయ్య, రామా రావు, పిరని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తికి నివాళులర్పించిన తెలుగుదేశం నాయకులు



**తల్లాడ/డిసెంబర్29((జర్నలిస్ట్ వార్త);**తెలుగుదేశం పార్టీ తెలంగాణ అబ్జర్వర్ మాజీ రాజ్యసభ సభ్యులు కంభం పాటి రామ్ మోహన్ రావు మాతృమూర్తి ఇటీవల మరణించిన సందర్భంగా వారి కర్మకాండలకు విజయవాడ గన్నవరం వారి స్వగృహానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు పార్లమెంట్ ఆడ హక్కు కమిటీ సభ్యులు కేతినేని హరీష్ గుత్త సీతయ్య గుండె పిన్ని నాగేశ్వరరావు మందపల్లి కోటేశ్వరరావు తదితరులు కార్యక్రమానికి హాజరై ఆమె కి నివాళు లర్పించడం జరిగింది

# సీనియర్ సిటిజన్ అథ్లెటిక్ పోటీలు







**నర్సంపేట/డిసెంబర్29 (జర్నలిస్ట్ వార్త):** జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు వరంగల్ క్రీడాకారులు డిసెంబర్ 27, 28వ తేదీలలో మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లాలో రాష్ట్రస్థాయి మాస్టర్ అసోసియేషన్ వారి సహకారంతో 12వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడోత్సవములు నిర్వహించారు, అట్టి క్రీడోత్సవములలో మన వరంగల్ జిల్లా నుండి 20 మంది మాస్టర్ క్రీడాకారులు వివిధ వయస్సు (ఏజ్ ) గ్రూపులలో పాల్గొన్నారు, అందులో మన నర్సంపేట ప్రాంత క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి ఐదు ఈవెంట్లలో ప్రథమ,ద్వితీయ స్థానాలలో గెలిచి మెడల్స్ మరియు సర్టిఫికెట్ లు సాధించడం జరిగిది ఇందులో పాల్గొన్న క్రీడాకారులకు మన ప్రాంతంలో నర్సంపేట, నెక్కొండ పోలీస్ వారి సహకారంతో మరియు కెబిఎస్ రుద్రగూడెం వారు క్రీడా దుస్తులు సమకూర్చుటకు ఆర్థికపరమైన సహాయ సహకారములు అందించినందుకు మాస్టర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ జి నర్సయ్య రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ నర్సంపేట, మరియు కార్యదర్శి కొత్త కుమారస్వామి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇకముందు కూడా క్రీడాకారులు వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని తమలో దాగి ఉన్న ప్రతిభను నిరూపించుకొనుటకు ఇలాంటి అవకాశం వినియోగించుకోగలరని ఆశిస్తున్నారు. జిల్లా నుండి పథకములు ( మెడల్స్ ) సాధించిన క్రీడాకారులు1. ఏం లింగారెడ్డి.40 సంవత్సరాల విభాగంలో 10 కేఎం పరుగులో ప్రథమ ( గోల్డ్ మెడల్).2. పి సమ్మక్క 45 సంవత్సరాల విభాగంలో షాట్ పుట్ ద్వితీయ ( సిల్వర్ మెడల్)3. డిస్కస్ త్రో ద్వితీయ( సిల్వర్ మెడల్ )4 జై శ్రీశైలం 45 సంవత్సరాల విభాగంలో ఐదు కిలోమీటర్ల పరుగు లో ద్వితీయ( సిల్వర్ మెడల్ )5. జి నిమాని రాజు.50 సంవత్సరాలు విభాగంలో 5 కిలో మిటర్ వాకింగ్ లో ద్వితీయ( సిల్వర్ మెడల్) సాధించారు. కొంతమంది క్రీడాకారులు మూడో స్థానంలో నిలిచి పథకంలు సాధించారు. ఇ క్రీడాకారులు 2027 ఫిబ్రవరి నెలలో రాజస్థాన్ అజ్మీర్ లో జరుగు జాతీయ స్థాయి మాస్టర్ క్రీడా పోటీలకు

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

### గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం

మహబూబాబాద్,**డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఫూట్‌రోడ్డులో జరిగిన కారు ప్రమాదంలోఇద్దరు యువతులు దుర్మరణం చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి (25), ముల్కనూరుకు చెందిన కడియాల



భావన (24) మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలిఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

### కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని

హైదరాబాద్,,**డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**
కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.


# చిన్న పెండ్యాల సర్పంచ్ ను సన్మానించిన హెచ్ఎం శాగ శ్రీనివాస్

### -పంచాయతీ కార్మికులకు దోస్తులు పంపిణీ
### -కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం

**స్టేషన్ ఘన్ పూర్/ డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త) :** చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామం లో గ్రామ వాస్తవ్యులు, మల్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాగ శ్రీనివాస్ సోమవారం రోజు న నూతన సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మను, ప్రము ఖ కాంట్రాక్టర్ ఇల్లందుల సుదర్శన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. మల్కాపూర్ ఉన్నత పాఠశా ల ప్రధానోపాధ్యాయుడు శాగ శ్రీనివాస్ చిన్న పెండ్యాల గ్రామ పారిశు ధ్యకార్మికులను సన్మానించివారికి నుతన దుస్తులు పంపిణీచెసి వారితోకలిసి సహపంక్తి భోజనం చేసారు.చిన్నపెండ్యాల గ్రామానికిచెందిన శాగ శ్రీనివాస్ మల్కాపురం ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గా పనిచేస్తుపారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి నుతన దుస్తులు పంపిణీచేయడం అభినందనీయంఅని గ్రామ సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ,ఇల్లందుల సుదర్శన్ అన్నారు. 7 వ వార్డు సభ్యుడు ఇల్లందుల అరుణ్ ని సన్మానించి తన హుదరా స్వభావాన్ని చాటుకున్నారు.



## వైరా ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



**వైరా/డిసెంబర్29(జర్నలిస్ట్ వార్త);** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, బొర్రా రాజశేఖర్, తాటిపూడి గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని, ఉప సర్పంచ్ షేక్ ఇస్మాయిల్ చేతుల మీదుగా జవ్వాజి వెంకటేశ్వర్లు లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటిపూడి గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు యువజన నాయకులు జవ్వాజి నాగరాజు, జవ్వాజి వెంకటేశ్వర్లు దుగ్గిరాల శ్రీను , మన్యం నరసింహారావు, నారపోగు సైదులు, కాంపెల్లి పెద్ద నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వనిగండ్ల మాధవరావు తేనేటి విందుకు హాజరైన సండ్ర

**కేశ్వపురం సర్పంచ్ వనిగండ్ల మాధవ్ రావు ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర**



**తల్లాడ/డిసెంబర్29(జర్నలిస్ వార్త):** మండలం కేశ్వాపురం బి ఆర్ యస్ పార్టీ గ్రామ పంచాయితీ సర్పంచ్ వనిగండ్ల.మాధవ రావు గెలిచిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ తేనేటి విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరైనారు. ముందుగా గ్రామంలో ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, శీలం ముత్తారెడ్డి, వానీగండ్ల. అశోక్, వడ్రాల. రామిరెడ్డి, తాళ్లూరి.నరసింహారావు, నాయుడు.శ్రీనివాసరావు, ముత్తా రెడ్డి , మాజీ సర్పంచ్ వనిగండ్ల. అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోగలరు.

**-తహశీల్దార్ నాగరాజు.**



**బయ్యారం/డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని రైతులు యూరియా మరియు ఎరువుల కోసం వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం వారు జారీ చేసిన ఆప్ ను ఉపయోగించుకోవాలి. రైతులు మొబైల్ ఫోన్ లోని ప్లే స్టోర్ లోని ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ ను డౌన్లోడ్ చేసుకువాలి.ఫోన్ నెంబర్ ద్వారా వచ్చే ఓటీపీ అనంతరం పాస్ బుక్ నెంబర్ నమోదు చేసుకోవాలి.ఇంట్లోనే ఉండి ఆప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవచ్చు.రైతులకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉంది.ఎటువంటి కొరత లేదు.మీకు అందుబాటులో ఉన్న షాప్ లను సెలెక్ట్ చేసుకోగలరు.స్థానిక ఏఈఓ,జిపిఓ లు, వాలంటీర్ల ల ద్వారా సహాయం పొందగలరు.ఎటువంటి సహాయం కావాలన్నా వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల ద్వారా సహాయం పొందగలరని తహసీల్దార్ నాగరాజు అన్నారు. మరియు వ్యవసాయ శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 18005995779. కాల్ చెయ్యాలన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మాజీ సొసైటీ చైర్మన్.

**-పిల్లి సతీష్ పాడే మోసిన మధుకర్ రెడ్డి.**



**బయ్యారం/డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన అంతర్జాతీయ ఫోటోగ్రఫీ అవార్డు గ్రహీత పిల్లి సతీష్ అకస్మికంగా మరణించారు.గత కొద్దిరోజులుగా అనారోగ్య కారణాలతో హాస్పటల్లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వారి పార్థివదేవారికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లి సతీష్ ఫోటోగ్రాఫర్ గా రాష్ట్ర వ్యాప్తంగా ఎంత మంచి పేరు సంపాదించారు.వారి ప్రతిభలో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ అవార్డు అందుకున్నారు.ఇలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు.అనంతరం జరిగిన అంతిమ యాత్రలో మూల మధుకర్ రెడ్డి పిల్లి సతీష్ పాడే మోసి మానవత్వాన్ని చాటుకున్నారు.అనంతరంమండల కేంద్రంలో తాపి మేస్త్రీ కాకి బిక్షం,రాంమూర్తి,తల్లి రామనర్సమ్మ సోమవారం మృతి చెందగా వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## యూరియా కోసం తల్లాడలో రైతులు రాస్తారోకో..

**వ్యవసాయ అధికారి తాజుద్దీన్ హామీతో శాంతించిన అన్నదాతలు..**




**తల్లాడ/డిసెంబరు 29 (జర్నలిస్ట్ వార్త);** రబీ సీజన్ కు యూరియా కావాల్సిన అన్నదాతలు సోమవారం తల్లాడ వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. యూరియా లేక పంటలు సాగు చేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నుండి ఎటువంటి హామీ ఇవ్వకపోవడంతో అన్నదాతలు తల్లాడలోని ప్రధాన రహదారి వద్ద రాస్తారోకో చేపట్టారు. యూరియా లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని తక్షణమే యూరియాను తెప్పించాలని డిమాండ్ చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ వ్యవసాయ అధికారి ఎండి తాజు ద్దీన్ ఉన్నతాధికారులతో మాట్లాడి యూరియాను రైతులందరికీ అందే విధంగా తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి.

**-తిరుమల సుధాకర్ రెడ్డి.**



**బయ్యారం/డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**
గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే చట్టబద్ధ హక్కును రద్దు చేసే కుట్రలో భాగమే కేంద్ర ప్రభుత్వం సిబిజి రామ్ జీ చట్టాన్ని తీసుకువస్తుందని,తక్షణమే ఈ చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని అదే పేరుతో కొనసాగించాలని లేకపోతే దారిద్రరేఖకు దిగువనున్న పేదలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2005 సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు.గత 20 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పేదలు ఉపాధి పొందుతూ జీవన భృతి కలిగి ఉంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో వంద రోజులు పని దినాలు గ్యారెంటీ కలిగిన చట్టాన్ని 200 రోజులకు పెంచి దినసరి కూలీ పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచాలని డిమాండ్ చేస్తున్న క్రమంలో ఉన్న చట్టాన్ని రద్దు పరుస్తూ విబిజి రామ్ జి పేరుతో అనేక షరతులతో కూడిన కొత్త చట్టాన్ని రూపొందించి రాజ్యాంగ ఉల్లంఘనకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని సుధాకర్ రెడ్డి విమర్శించారు

# రైతు పొలంబాటలో విద్యుత్ సమస్యల పరిష్కారం.

**మీదికొండలో ఘనపూర్ ఏఈ పగిడిముంతల శంకర్**





**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త) :**
స్టేషన్ ఘనపూర్ మండలంలోని మీదికొండ గ్రామం లో సోమవారం రైతుల పొలాల్లో గత రైతు పొలంబాట కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కా రం కోసం గుత్తేదారు అమరేందర్ నిర్వహించిన పనుల ను ఏఈ ఆపరేషన్ ఘనపూర్ పగిడిముంతల శంకర్ దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఈ శంకర్ మాట్లాడుతూ ఈనెల25 గురువారం నాడు మీదికొండ లో నిర్వహించిన రైతు పొలంబాటకార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యల్లో ఒకటి తక్కువ ఎత్తులో ఉండి,ప్రమాధకరంగాఉన్న విద్యుత్ నియంత్రిక గద్దెను తొలగించి నియంత్రికను స్థంబానికి సురక్షితప్రాంతంలో భిగించామని తెలిపారు. మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకో వాలని,ఉన్నతాధికారుల ఆదేశాలతో నిర్వహిస్తున్న రైతు పొలంబాటకార్యక్రమం రైతులకు వరంలాంటిదని ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు బకాయి లు లేకుండా సకాలంలోచెల్లించాలన్నారు.ఈ సందర్భం గా సరఫరాలో లోఓల్టేజ్,ఓవర్లోడ్ నివారించి నాన్యమైన, నిరంతరాయ సరఫరా కోసం 33/11కేవి మీదికొండ విద్యుత్ ఉప కేంద్రంలో 5 ఎంవిఏ సామర్థ్యం కలిగిన అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభనికి సిద్ధంగా ఉందని ఉన్నత అధికారుల సమక్షంలో త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్,లైన్మెన్ అల్లం సదన్, అసిస్టెంట్ లైన్మెన్ సామాల అశోక్,రైతులు పాల్గొన్నారు.

## పోగు శ్రీను ను సన్మానించిన ఎల్ఐసి రిజినల్ మేనేజర్ రవికుమార్



**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త ) :**చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామానికి చెందినఎల్ఐసి ఏజెంట్ పోగు శ్రీనివాస్ కు ఎల్ఐసి వరంగల్ డివిజన్ లో100కు పైగా పాలసీలు చేసినందుకు గాను ఎల్ఐసి వరంగల్ డివిజన్ టాప్ 100 సింగిల్ ప్రీమియం ఏజెంట్ మీట్లో ఎల్ఐసి రీజినల్ మేనేజర్ రవికుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అనుకున్నారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ రవి కుమార్ సోమవారం పోగు శ్రీనివాస్ ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది ఇంకా మెరుగైన సేవకు ప్రోత్సాహం అని తన సేవలను గుర్తించి సన్మానం పొందడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా రిజినల్ మేనేజర్ రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగులకు పిఆర్సి ఏమయ్యింది

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా దక్కడం లేదు**

**హరీష్ రావు విమర్శలు**


హైదరాబాద్,,**డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్సీ గానీ, డీలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని హరీష్ అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని హరీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది చనిపోయారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కారు వారిపట్ల కనికరం చూపించలేదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు, వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని హరీష్ అన్నారు. కానీ.. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. ఇవాళ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్సీ ఇవ్వలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39, మరోసారి 43 శాతం పీఆర్సీ ఇచ్చిన విషయాన్ని హరీష్‌రావు అసెంబ్లీ వేదికగా గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)ను కూడా అమలు చేయాలని, ఉద్యోగులకు జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన అన్నారు. అంతేకాక, ఇవాళ రిటైరయిన ఉద్యోగులు తమకు రావలిసిన బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డబ్బులు లేక సరైన వైద్యం అందక దాదాపు 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో



సుమారు 15వేల మంది ఉద్యోగులు రిటైరైతే వారందరికీ అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టకుండా ఇచ్చామని హరీష్ తెలిపారు. అదేవిధంగా సీపీఎస్ పెన్షన్ స్కీమ్‌ను ఓపీఎస్‌గా మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిందని, అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, ఎప్పటిలోగా ఓల్డ్‌పెన్షన్ స్కీమును అమలు చేస్తారో చెప్పాలని హరీష్ అడిగారు. గత రెండేళ్లుగా సీపీఎస్ కింద రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన కాంట్రీబ్యూషన్ డబ్బులు కూడా కట్టకుండా వాటిని దారి మళ్లిస్తున్నారని, సీపీఎస్ కట్టకుండా, ఓపీఎస్ అమలు చేయకపోవడంతో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దయచేసి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కట్టమని, ఓపీఎస్‌ను త్వరగా అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీష్ అన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**రాయపర్తి/డిసెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన తోటకూరి దేవరాజ్ (23) అనే అయ్యప్ప మాలదారుడు స్నానం చేసి బట్టలు దండంపై ఆరవేస్తుండగా ప్రమాదవశాత్తు సోమవారం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడని బంధువులు తెలిపారు. ఈ విషయం పై విచారణ చేపడుతున్నట్లు అధికారులు స్పష్టం చేస్తారు.







# రాజాసాబ్ ట్రైలర్ 2.0...

## ఇది మరో లెవెల్!

హారర్, కామెడీ, రొమాన్స్ అంశాలతో కూడిన ఎంటర్‌టైనర్‌గా చిత్రం2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్త రిలీజ్‌పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న కొత్త చిత్రం 'ది రాజాసాబ్' నుంచి ట్రైలర్ 2.0 విడుదలైంది. హారర్, కామెడీ, రొమాన్స్ అంశాల కలబోతగా ఉన్న ఈ ట్రైలర్, సినిమాపై అంచనాలను మరింత పెంచింది. భారీ విజువల్స్, అద్భుతమైన వీఎఫ్ఎక్స్‌తో కూడిన ఈ ట్రైలర్‌ను చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.దర్శకుడు మారుతి తనదైన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. "నువ్వు ఒంటరివి కావు" అనే ట్యాగ్‌లైన్‌తో మొదలైన ఈ వీడియో, ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇస్తానని హామీ ఇస్తోంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్, కామెడీ టైమింగ్ ఆకట్టుకుంటున్నాయి. తమన్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రభాస్ సరసన మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ నటులు సంజయ్ దత్, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'అప్పలసూరి'గా జగపతిబాబు...




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా నుంచి చిత్రబృందం ఒక కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు జగపతిబాబు పోషిస్తున్న పాత్రను, ఆయన ఫస్ట్ లుక్‌ను సోమవారం అధికారికంగా విడుదల చేసింది.ఈ సినిమాలో జగపతిబాబు 'అప్పలసూరి' అనే శక్తివంతమైన, ప్రభావవంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటన మరోసారి మాస్టర్‌క్లాస్‌గా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో జగపతిబాబు తనదైన విలక్షణమైన లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. అసలు, ఆ పోస్టర్ లో ఉన్నది జగపతిబాబే అనేలా ఆయన మేకప్ ఉంది. ఈ పాత్ర సినిమాకు చాలా కీలకం కానుందని తెలుస్తోంది. ఈ పాన్-ఇండియా చిత్రంలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్ ఓ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది.

# 'శంబాల' పై ప్రభాస్ ప్రశంసలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు ఏడాదికి ఒక సినిమా అంటేనే అభిమానులకు పండగగా ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా మారిపోయారు. భారీ బడ్జెట్ చిత్రాలు, విభిన్న కథలతో తన కెరీర్‌ను కొత్త దిశలో తీసుకెళ్తున్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ప్రభాస్ తాజా చిత్రం 'రాజాసాబ్' విడుదలకు సిద్ధంగా ఉంది.హారర్, కామెడీ జానర్‌లో రూపొందిన ఈ చిత్రంలో ప్రభాస్ ఓ డిఫరెంట్ అవతార్‌లో కనిపించనున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందించగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ సినిమాపై అంచనాలను గణనీయంగా పెంచాయి. జనవరి 9న ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది.ఇదిలా ఉండగా, తాజాగా ప్రభాస్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సినిమాల పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, తోటి నటుల విజయాలను గుర్తించి అభినందించడం ప్రభాస్‌కు కొత్త కాదు. ఈసారి కూడా అదే చేశారు. టాలీవుడ్ హీరో ఆది సాయికుమార్ నటించిన 'శంబాల' సినిమా విజయం సాధించడంపై ప్రభాస్ స్పందించారు.ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా "ఆది అండ్ టీమ్‌కు కంగ్రాట్యులేషన్స్... 'శంబాల' సినిమా అద్భుతమైన విజయం సాధించింది" అంటూ ప్రశంసలు కురిపిస్తూ మూవీ పోస్టర్‌ను షేర్ చేశారు. ఆది సాయికుమార్, అర్చన అయ్యర్ జంటగా నటించిన 'శంబాల' సినిమాకు యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను పొందడమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద కూడా నిలకడగా వసూళ్లు రాబడుతోంది.



# శ్రీవారిని దర్శించుకున్న ఛాంపియన్స్




తిరుమల శ్రీవారిని 'ఛాంపియన్' చిత్ర బృందం దర్శించుకుంది. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో సినిమా హీరో రోషన్, హీరోయిన్ అనస్వర రాజన్.. స్వామివారి సేవలో చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

# రూ.600 కోట్లకు అల్లు అర్జున్-అట్లీ సినిమా డిజిటల్ రైట్స్?



టాలీవుడ్ హీరో అల్లు అర్జున్, కోలీవుడ్ మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో కొత్త చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో దీపికా పదుకొనే, మ ృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న, జాన్వీ కపూర్ తదితర స్టార్ హీరోయిన్లు మెరవనున్నారని సమాచారం. అట్లీ, హాలీవుడ్ స్థాయి టెక్నీషియన్లను ఉపయోగించి అత్యాధునిక వీఎఫ్ఎక్స్ హంగులతో ఈ చిత్రాన్ని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నాడు. 2027 వేసవిలో రిలీజ్ కానున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

తాజాగా ఈ మూవీ ఓటీటీ హక్కుల విషయంలో సరికొత్త రికార్డు స ృష్టించబోతున్నట్టు సమాచారం. నెట్‌ఫ్లిక్స్ డిజిటల్ రైట్స్ కోసం ఈ చిత్రానికి ఏకంగా రూ. 600 కోట్ల ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. ఇది అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' కోసం పొందిన రూ. 275 కోట్ల రికార్డును రెట్టింపు కంటే ఎక్కువగా అధిగమించడం విశేషం. అదే జరిగితే... దాదాపు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌లో రూపొందుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఇండియన్ సినీ చరిత్రలో అత్యధిక ఓటీటీ రేట్ సాధించిన సినిమా అవ్వనుంది.ఈ భారీ డీల్ వార్త సోషల్ మీడియాలో ఫ్యాన్స్ మధ్య పెద్ద చర్చకు కారణమవుతోంది. అల్లు అర్జున్ అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "ఇది మా హీరో రేంజ్" అంటూ సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతున్నారు.

# లెనిన్ కోసం భాగ్య శ్రీ వెయిటింగ్..!

అందం, అభినయం ఉన్నా కూడా హిట్ అందుకోవడంలో కాస్త వెనుకబడి ఉంది అందాల భామ భాగ్య శ్రీ బోర్స్. పర్ఫెక్ట్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయిన ఈ అమ్మడు తొలి సినిమా మిస్టర్ బచ్చన్ తోనే యూత్ ఆడియన్స్ కి హాట్ ఫేవరేట్ అయ్యింది. మిస్టర్ బచ్చన్ సరిగా మెప్పించలేకపోయినా విజయ్ దేవరకొండ కింగ్ డం తో సత్తా చాటుతుందని అనుకోగా ఆ సినిమాలో ఆమెది హీరోయిన్ కి తక్కువ సైడ్ రోల్ కి ఎక్కువ అన్నట్టుగా చేశారు. కనీసం ఆ సినిమాలో హీరో హీరోయిన్ మధ్య ఉన్న సాంగ్ కూడా తీసేసి భాగ్య శ్రీ ఫ్యాన్స్ ని హర్ట్ అయ్యేలా చేశారు.

ఆ సినిమా రిజల్ట్ ని ఊహించని భాగ్య శ్రీ కాస్త అప్సెట్ అయ్యింది. ఐతే నవంబర్ లో రెండు వారాల గ్యాప్ లో రెండు సినిమాలతో అలరించింది భాగ్య శ్రీ. అందులో ఒకటి కాంత కాగా మరొకటి రామ్ తో చేసిన ఆంధ్రా కింగ్ తాలూకా. రామ్ సినిమా కాస్త సందడి చేసినా కాంత ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఆంధ్రా కింగ్ తాలూకా మంచి సినిమానే కానీ అది ఎందుకో ఆడియన్స్ సరిగా రిసీవ్ చేసుకోలేదు. ఆంధ్రా కింగ్ లో భాగ్య శ్రీ లుక్స్ ఆకట్టుకున్నాయి. ఐతే అమ్మడు నెక్స్ట్ అక్కినేని అఖిల్ తో లెనిన్ సినిమా చేస్తుంది. చేస్తున్న సినిమాలన్నీ రిలీజ్ ముందు బజ్ రావడం ఆఫ్టర్ రిలీజ్ నీరస పడేలా చేయడం భాగ్య శ్రీ కెరీర్ లో ఇప్పటి వరకు అది రిపీట్ అవుతూ వచ్చింది. ఐతే లెనిన్ విషయంలో అది జరగకూడదని అనుకుంటుంది భాగ్యం. కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా ఆమె గ్లామర్ తో పాటు యాక్టింగ్ టాలెంట్ ని ఆడియన్స్ గుర్తించారు. లెనిన్ తో కమర్షియల్ హిట్ పడితే.. సో లెనిన్ తో కమర్షియల్ హిట్ పడితే అమ్మడు తిరిగి ఫాంలోకి వచ్చినట్టే అవుతుంది. అందుకే లెనిన్ సినిమా కోసం భాగ్య శ్రీ ఆసక్తిగా ఎదురుచూస్తుంది. అసలైతే అఖిల్ లెనిన్ కూడా నవంబర్ రిలీజ్ ప్లాన్ చేశారు కానీ పోస్ట్ ప్రొడక్షన్ ఇంకా కాస్త షూటింగ్ అవ్వకపోవడంతో నెక్స్ట్ ఇయర్ ఫిబ్రవరి లేదా సమ్మర్ రిలీజ్ అనుకుంటున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర? స్టూడియోస్ కలిసి లెనిన్ సినిమా నిర్మిస్తున్నారు. మురళి కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్న లెనిన్ సినిమా నుంచి అప్పట్లో వచ్చిన టీజర్ ఇంప్రెస్ చేసింది. ఈ సినిమాలో ముందు హీరోయిన్ గా శ్రీలీలను అనుకోగా ఆమెతోనే టీజర్ వదిలారు. కానీ కొంత షెడ్యూల్ అయ్యాక శ్రీలీల డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ఆమె ప్లేస్ లో భాగ్య శ్రీని తీసుకున్నారు. మరి భాగ్య శ్రీ ఎదురుచూస్తున్న హిట్ సినిమా లెనిన్ అవుతుందా లేదా అన్నది ఆ సినిమా రిలీజ్ అయ్యాక తెలుస్తుంది.



# మార్చి 6న అల్లు శిరీష్ వివాహం



నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టాలో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా చెప్పారు. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది' అని వాళ్లు అడగ్గా.. 'మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం' అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక అల్లు అర్జున్ - స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం.శిరీష్-నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్- లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్‌లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్' అని చెప్పారు.